క్లుప్తంగా

యాకూబ్‌కు డాక్టరేట్



జనగామ రూరల్: జనగామ క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకుడు కొలిపాక యాకూబ్‌కు డాక్టరేట్ లభించిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయపాల్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉస్మానియా యునివర్సిటీలో అక్టోబర్ 31న నిర్వహించిన 83వ వార్షికోత్సవంలో గవర్నర్ తమిళిసై, వీసీ డి.రవీందర్, అడాబ్ సీఈఓ నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నాడు. ప్రొఫెసర్ ఎం. రాధాకృష్ణ సారథ్యంలో యాంత్రిక విభాగంలో 'పర్ఫామెన్స్ ఎవల్యూషన్ సోలార్‌కుక్కర్ యూసింగ్' అంశంపై అవార్డు లభించిందన్నారు. 18 ఏళ్ల నుంచి సీజేఐటీలోఅధ్యాపకుడిగా విధులు నిర్వహించడం తమకు గర్వకారణంగా ఉందని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు.

వ్యాక్సిన్ వేయించాలి

బచ్చన్నపేట : మేకలు, గొర్రెలు ఆరోగ్యంగా ఉంటూ ఏపుగా పెరగడానికి అందరూ తమ జీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్లను వేయించాలని ఏఈఓ నజీరొద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని నారాయణపురంలో జీవాలకు వ్యాక్సిన్, మందులను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో జీవాలకు నలకల మబ్బు, పుర్రుకొట్టుడు వ్యాధులు సోకుతా యని ముందస్తు చర్యగా ఈ మందులను వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఏ ఆస్మా, జేవీఓ కనుకరాజు, వలంటీర్ మల్లేశం, గొర్రెల కాపర్ల సంఘం గ్రామ అధ్యక్షులు పరిదె సత్తయ్య, పలువురు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి



స్టేషన్‌ఘన్‌పూర్/జనగామ రూరల్: ఈనెల 5న హైదరాబాద్ ఉప్పల్‌లో నిర్వహిస్తున్న విశ్వకర్మ మహాజన బహిరంగ సభను జయప్రదం చేయాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మారడుపాక రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఉమాశంకర్ సంఘం జిల్లా అధ్యక్షుడు దిగోజు నర్సింహా చారి పట్టణ అధ్యక్షుడు సాంబయ్య చారి అన్నారు. మండలంలోని శివునిపల్లిలో, జనగామలో శుక్రవారం బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోడానికి కుల సంఘం బాధ్యులు పెద్ద మొత్తంలో తరలిరావాలని పి లుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు తంగళ్లపల్లి రాజేశ్వరచారి, సంఘం అధ్యక్షుడు అమరేందర్, శ్రీనివాస్, నారోజు రామేశ్వరాచారి,అనంధాచారి,రతన్‌చారి,నర్సింహాచారి, రాజు నగేష్, చక్రపాణి, మ ల్లికార్జున్, కృష్ణమూర్తి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్

జఫర్‌గఢ్ : మైనార్టీల సంక్షేమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ. ముక్తర్‌అలీ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీలకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ఎన్నికలు రాగానే బీఆర్ఎస్ నాయకులకు మైనార్టీలు గుర్తుకు వచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో మైనార్టీలు బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

'పల్లా' నామినేషన్ ఖర్చులకు సాయం



జనగామ : జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి నామినేషన్ ఖర్చుల కోసం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవా రం రూ.2,016 ఆర్థికసాయం అందించారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాస ప్రాంగణంలో ముదిరాజ్‌లు పల్లాను పర్యాదపూర్వకంగా కలిసి సాయం అందించారు. తన గెలుపును కాంక్షిస్తూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికసాయం చేయడం సంతోషాన్ని కలిగిస్తుందని పల్లా అన్నారు.

మహిళలపై కేసు నమోదు

తరిగొప్పుల: ఎన్నికల నియమావళి అమలులో ఉండగా నిబంధనలకు విరుద్ధంగా మండలకేంద్రంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న మహిళలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలకేంద్రానికి చెందిన తాళ్లపల్లి రజిని, తాళ్లపల్లి కళావతి బెల్టుషాపు నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు తనిఖీ చేపట్టడం జరిగిందన్నారు. తనిఖీల్లో రూ.4250 విలువ గల 27 బీరుబాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

తండాల తలరాత మార్చిన కేసీఆర్

● పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి దయాకర్‌రావు



తండాలో మహిళలతో కోలాటం ఆడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి: తండాల తల రాతలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని రాష్ట్ర పంచా యతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని దుబ్బతండా, గుడికుంట తండా, తండాల బాట, మంచుప్పుల, గూడురు గ్రామాలకు మంత్రి వెళ్లి సమావేశం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి రావడానికి ప్రజలు కృషి చేయాలని అన్నారు.బీఆర్ఎస్ పాలనలోనే ప్రజలకు అన్ని సమస్యలకు పరి ష్కారం జరి గిందని చెప్పారు. ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రచార రథాలను ప్రారంభించిన మంత్రి

సమాజంలో ఓట్లను అడిగేందుకు ఉన్న ప్రచార రథాలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. శుక్రవారం నూతనంగా అలంకరించడిన వాహనాలను ఆయన ప్రారంభించారు. వాహనాలను నడిపే డ్రైవర్లతో కలిసి మంత్రి ఉన్నారు.

నామినేషన్ ఖర్చులకు విరాళం అందజేత

బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మహిళలు రూ.11 వేలు విరాళం అందించారు. శుక్రవారం పాలకుర్తిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రితో పాటు ఆయన సతీమణి ఉషాదేవిని మహిళలు సన్మానించారు. గూడూరుకు చెందిన కుట్టుశిక్షణలో పని చేసి వచ్చిన డబ్బులను మంత్రి దయాకర్ రావు దంపతులకు విరాళం అందజేశారు. వీరికి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్లు అందజేశారు.

మోదీ పక్షాన వచ్చా.. ఆదరించండి

● స్టేషన్‌ఘన్‌పూర్ బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు



రఘునాథపల్లిలో మాట్లాడుతున్న విజయరామారావు

రఘునాథపల్లి: నరేంద్రమోదీ పక్షాన ఇక్కడకు వచ్చానని, ఆదరించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు వల్లాల వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీకి ఓటేయాలని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో యువతకు ఉద్యోగాలు రాలేదని, కేసీఆర్ కుటుంబంలో నలుగురికి మాత్రమే నౌకరి వచ్చిందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముత్యాల్‌యాదవ్, ఉపేందర్, మంద వెంకటేష్, తిరుమల్ ప్రసాద్, రాజు,ప్రభాకర్, శ్రీకాంత్‌గౌడ్, మర్కాల వెంకట్‌రెడ్డి, రంగు రాజశేఖర్, పేర్నె మల్లేష్, విజయ్, అఖిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విస్తృత తనిఖీలు..



తరిగొప్పుల : శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో శుక్రవారం మండలకేంద్రం శివారు ఎన్యానాయక్ తండా ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. స్టాటిస్టికల్ నిఘా బృందం అధికారి ఆగ మిస్బా అలాం ఆధ్వర్యంలో పోలీసుల సిబ్బంది ప్రతీ వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

దేవరుప్పుల : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధమైన సంఘటన సీతారాంపురంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బస్వ యాకన్న, స్వప్న దంపతులు ఉంటున్న ఇంట్లో ఉదయం విద్యుదాఘాతంతో మంటలు లేసి అంటుకున్నాయని, ఈ సంఘటనలో ఆహారపు వస్తువులు, రూ. 70 నగదు, ఫ్రిడ్జ్, బీరువా, బట్టలతో పాటు సర్టిఫికెట్లు కాలిపోయాయి. దీంతో రూ.2 లక్షల నష్టం వాటిల్లినట్టు వాపోయారు. బాధిత కుటుంబానికి ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.

నేడు స్వర్ణ ప్రాశం పంపిణీ

జనగామ: పుష్యమి నక్షత్రం పండుగ సందర్భంగా జిల్లా కేంద్రం హైదరాబాద్ రోడ్డులోని వేద ఆయుర్వేదిక్ పంచకర్మ, వెల్‌నెస్ సెంటర్‌లో శనివారం 0 నుంచి 16 ఏళ్ల పిల్లలకు ఉచితంగా స్వర్ణ ప్రాశం లిక్విడ్‌ను పంపిణీ చేయనున్నట్లు ఆస్పత్రి డాక్టర్ అంజిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్వర్ణప్రాశంతో పిల్లల్లో కండరాల పటిష్టత, మేధోశక్తి, జీర్ణశక్తి, చర్మకాంతిని పెంపొందిస్తుందన్నారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు అందించడం జరుగుతుందన్నారు. పిల్లలు ఖాళీ కడుపుతో తీసుకు రావాలన్నారు.

యువత భవిష్యత్ కోసం ఓటేయండి

● స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర



కోడూర్‌లో మాట్లాడుతున్న సింగపురం ఇందిర

రఘునాథపల్లి: ఎన్నో ఆశలతో సాధించుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరితో యువతకు ఉద్యోగాలు రాక రోడ్డున పడ్డారని, వారి భవిష్యత్ కోసం కాంగ్రెస్‌కు ఓటేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. శుక్రవారం మండలంలోని గబ్బెట, కోడూర్, ఖాంజీపేట, రామన్నగూడెంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులను నమ్మొద్దని, కాంగ్రెస్‌కు అవకాశమిస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఆయా గ్రామాల్లో ఇందిరకు మహిళలు కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాల్లో జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, కోళ్ల రవిగౌడ్, గాదె రమేష్, రాజు, శిరీషసురేష్, ఉషారవి, సోమనాథ్, చంద్రయ్య, అరవింద్ రెడ్డి, విజయమేరి, యాదవరెడ్డి, యువరాజ్, పృథ్వీ, భాస్కర్‌యాదవ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి మాజీ ఎమ్మెల్యే తనయుడు

మండలంలోని ఖిలాషాపూర్‌కు చెందిన పరకాల మాజీ ఎమ్మెల్యే మంద సాయిలు తనయుడు మంద రమేష్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం ఇందిర ఖిలాషాపూర్‌కు వెళ్లి రమేష్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్‌లోనే ఉన్న తాను కొన్ని కారణాలతో పార్టీ వీడానన్నారు. తిరిగి కాంగ్రెస్‌లోకి రావడంతో సొంతింటికి వచ్చినట్లుందన్నా రు. అదే విధంగా మండలంలోని నిడిగొండ ఎంపీటీసీ తూడి కవిత, టీడీపీ వార్డు సభ్యులు తూడి శ్రీనివాస్, వాతాల ఉమశ్రీనివాస్, సీపీఎం నుంచి తూడి ఐలయ్య, బీఆర్ఎస్ నుంచి ఇట్టబోయిన కృష్ణమూర్తి, సాదుల శ్రీనివాస్ తదితరులు ఇందిర సమక్షంలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, బిర్రు నర్సింహా, గాదె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పలువురి పరామర్శ



పాలకుర్తి: మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి దయాకర్‌రావు



జనగామ : నివాళులర్పిస్తున్న ప్రశాంత్‌రెడ్డి

పాలకుర్తి: మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెళ్లి పరామర్శించారు. శుక్రవారం గూడెల్లిగూడెంకు చెందిన రుజిత గుండె పోటుతో మృతి చెందింది. పాలకుర్తిలో బచ్చు భజంగరావు తల్లిసూరమ్మ మృతి చెందింది. నిరుపేదలైన వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి అన్నారు.

జనగామ: స్థానిక 3వ వార్డు బాలాజీనగర్‌కు చెందిన పట్టణ కిసాన్ సెల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మోటె శ్రీనివాస్ భార్య లక్ష్మి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. కాంగ్రెస్ యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, వంగాల మల్లారెడ్డి, ఉడుత రవి యాదవ్, మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్, బాలరాజు గౌడ్, కట్ట కృష్ణ, పిట్టల సతీష్, లక్ష్మయ్య, మహేందర్, శ్రీనివాస్, ప్రభాకర్, లింగయ్య ఉన్నారు.

ఆర్థికసాయం

కొడకండ్ల : మండలకేంద్రానికి చెందిన నిరుపేద నేత కార్మికుడు వెంగల్‌దాస్ శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ ఇన్‌చార్జీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేసారు. వారి వెంట నాయకులు వనం మోహన్, సోమనర్సయ్య, జగన్మోహన్ రెడ్డి, మార్గం వంశీకృష్ణ, మనోహర్, సునీల్‌రెడ్డి, బాలాజీ తదితరులు ఉన్నారు.

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన జీడి తిరుమలకొంరమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థికసాయం కింద రూ. 10 వేలు పంపగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, చల్లారపు శ్యాంసుందర్‌రెడ్డి, రత్నాకర్ రెడ్డి, కుంచాల సంపత్‌రాజు, జీడి ఆనందం, బొట్టు చేరాలు, గుర్రం యాదగిరి, చొక్కయ్య, దార అశోక్ పాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

బచ్చన్నపేట : మండలంలోని దబ్బగుంటపల్లిలో మృతి చెందిన చెక్కల కనుకవ్వ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పంపించిన ఆర్థికసాయాన్ని పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి అందించారు. శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో కనుకయ్య, నర్సింహులు, చంద్రయ్య, ఉపేందర్‌రెడ్డి, కరుణాకర్, ఆంజనేయులు, సంతోష్, రాజు, వరదారెడ్డి పలువురు ఉన్నారు.

దేవరుప్పుల : మండలంలోని సీతారాంపురం, నల్లకుంటతండా, కోలుకొండలో అకాల మరణం పొందిన కాంగ్రెస్ నాయకులు రామోజీ, మాల్కి, బుచ్చమ్మ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. సత్యనారాయణ, పెద్దులు, రసూల్, అనిల్‌కుమార్, ఐలయ్య ఉన్నారు.

జఫర్‌గఢ్ : మండల కేంద్రానికి చెందిన లక్ష్మణాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విష యం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి అందించిన 50 కిలోల బియ్యాన్ని బీఆర్ఎస్ నాయకులు కుల్లా మోహన్‌రావు, జ్యోతి యాకయ్య బాధిత కుటుంబానికి అందజేశారు. ఎస్.శ్రీధర్, సారంగం, ఎండీ.ముజిబ్, ఎండీ.దస్తగిరి, కృష్ణ, రమేష్, మల్లేశం పాటు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

'ఎర్రబెల్లి'కి మద్దతు ప్రకటించిన ముస్లింలు



కొడకండ్ల : బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముస్లింల సంక్షేమానికి పథకాలు అమలు చేశారని, తామంతా మంత్రి దయాకర్‌రావుకు మద్దతు ఇస్తామని మండలకేంద్రానికి చెందిన పలువురు ముస్లింలు ప్రకటించారు. శుక్రవారం మండలకేంద్రంలోని మసీదు ఆవరణలో మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఆసిఫ్ ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామోజీ, మండల ఇన్‌చార్జ్ భానుకిరణ్‌రావు, మార్కెట్ చైర్మన్ రాము పాల్గొన్నారు.

మన ప్రాంత నాయకున్ని గెలిపించుకుందాం

బచ్చన్నపేట : జనగామ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో మన ప్రాంత నాయకుడు అందుబాటులో ఉండే కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గెలిపించుకోవాలని పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వార్డుల్లో తిరిగి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాలకిషన్‌గౌడ్ వేణువందన, బాలమణి, రాము పాల్గొన్నారు.

చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీచండిక అమ్మవారికి అభిషేకం, పట్టువస్త్రాలతో సుగంధద్రవ్యాలతో వి శేష అలంకరణ, శ్రీలతా సహస్రనామ పారాయణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, అర్చకులు పాల్గొన్నారు.

ఆవుపేడ ప్రమిదలు వాడండి

దేవరుప్పుల : పర్యావరణ పరిరక్షణ కోసం ఆవుపేడ ప్రమిదలు వాడాలని మండల పశువైద్యాధికారి సింధుప్రియ సూచించారు. శుక్రవారం మండలంలోని మాదాపురంలో పరమేశ్వర గోశాల ఆధ్వర్యంలో దీపావళి పర్వదినానికి ఆవుపేడ ప్రమిదలను పలువురికి పంపిణీ చేశారు. ఇంటింటా పాడిపరిశ్రమను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో గోశాల మండల ప్రతినిధి గణేష్, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

జమాఖర్చులను రికార్డుల్లో రాయాలి



బచ్చన్నపేట : గ్రామాల్లో పన్నులను వసూలు చేసి గ్రామ పంచాయతీ రికార్డుల్లో జమ,ఖర్చులను కార్యదర్శులు తప్పకుండా రాయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పల్లె ప్రగతి పనులను పరిశీలించి, ఆలింపూర్‌లోని జీపీ రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఇళ్లలోని చెత్తను ఆరుబయట పడవేయకుండా జీపీ ట్రాక్టర్లలో వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటిచుట్టుతో పాటు గ్రామాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు తెలుపాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, జీపీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ సంకల్పయాత్ర

దేవరుప్పుల : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం తలపెట్టిన కాంగ్రెస్ సంకల్ప యాత్రలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, అభ్యర్థి యశస్వినిరెడ్డి పాల్గొంటారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి తెలిపారు.కార్యక్రమానికి మండల నాయకులు, పలు విభాగాల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

13వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం



జనగామ: పట్టణంలోని 13వ వార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజే శ్వర్‌రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళరాజు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో నాయకులు ప్రవీణ్, రాజు, తదితరులు ఉన్నారు.

కౌసల్యమ్మకు ఘన ఘననివాళి



దేవరుప్పుల : మండలంలోని సింగరాజుపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు, జనగామ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అ సోసియేషన్ ప్రతినిధి మేకపోతుల ఆంజనేయులు తల్లీ కౌసల్యమ్మ మృతి చెందగా శుక్రవారం అసోసియేషన్ జనగామ, పట్టణ కార్యవర్గం పూలమాల వేసి ఘననివాళులర్పించారు. పరామర్శించిన వా రిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు దేవరాజ్, కోశాధికారిగా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు అంజయ్య,గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్, సర్పంచ్ గోపాలుదాసు మల్లేష్ తదితరులు ఉన్నారు

సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి



మాట్లాడుతున్న కనకారెడ్డి

జనగామ రూరల్: అనునిత్యం ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న ఎర్రజెండా పార్టీ సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సాంబరాజు యాదగిరి అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట సూర్తితో జనగామలో రైతు ,కార్మిక,మహిళ, విద్యార్థి రంగ సమస్యల పక్షాన పోరాటం చేసిన చరిత్ర సీపీఎంకు ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాపర్తిరాజు, అహల్య, గోపి, ఉనేందర్, నరేందర్, చందు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కడియం గెలుపునకు కృషిచేయాలి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

చిల్పూరు: ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపునకు కృషిచేయాలని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని రాజవరం, తీగలతండా వెంకటేశ్వరపల్లి, వెంకటాద్రిపేట, మల్కాపూర్, కొండాపూర్, లింగంపల్లి, శ్రీపతిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజ్‌కుమార్, కొంగరి రవి, లొడెం రజిత, ఉపసర్పంచ్ వంశీ, నాయకులు శ్యాంకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పల్లగుట్ట పరిధిలోని మారేపల్లిగూడెం వాసులు శుక్రవారం చిల్పూరు ఆలయ చైర్మన్, క్లస్టర్-4 ఇన్‌చార్జ్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు. గూడెం వాసులంతా కడియం విజయానికి కృషిచేస్తామని అన్నారు. వారి వెంట నాయకులు రత్నాకర్‌రెడ్డి, నర్సయ్య, ఐద్దమయ్య, ఎల్లయ్య, హరిబాబు, కుమార్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నేతలు



పల్లా సమక్షంలో చేరిన నాగిరెడ్డిపల్లి నాయకులు

బచ్చన్నపేట : మండలంలోని నాగిరెడ్డిపల్లి నుంచి పలు పార్టీల నేతలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజర్టీతో గెలిపించి సీఎంకు కానుకగా అందిస్తామని తెలిపారు. అలాగే రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, సర్పంచ్ తాతిరెడ్డి భవానిశిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు మల్లేశం, షేక్ సయ్యద్, సర్దార్ ఫరీద్, అబ్దుల్లా పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

లింగాలఘణపురం : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కౌడ ఆంజనేయులు శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనతో పాటు రాజు, మహేష్, మధు, శ్రీహరి, రమేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న మడిపల్లి శ్యాం

నర్మెట: వర్గీకరణ సాధనలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఈనెల 11న తలపెట్టిన విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యాం పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వీహెచ్‌పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కొంపెల్లి అంబేడ్కర్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని మాదిగలు, దాని ఉపకులాల వారు రాజకీయాలకతీతంగా సభకు తరలివచ్చి మాదిగల సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీఎస్ జాతీయ నాయకుడు చుంచు రాజు, జిల్లా నాయకులు గద్దల కిషోర్, కంతి చరణ్, ఉమ్మడి మండలాల అధ్యక్షులు బిచ్చాల వంశీ, చింతల ఆనంద్, నాయకులు కొంపెల్లి రాజు, గద్దల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న అర్చకులు

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో వేల్పుగొండ కొండ దిగువన ఉన్న లక్ష్మీనర్సింహా సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం నుంచి ప్రారంభమైనాయి. వేదపండితులు తమ మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజున స్వస్తివాచనము, పుణ్యాహవచనము, రక్షాబంధనము, అంకురా ర్పణ, ఆరగింపు, తీర్థప్రాసాదగోష్ఠి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజు ఉదయం పారాయణము, సుదర్శనారసింహ హోమం, పూర్ణాహుతి, ధ్వజారోహణము సాయంత్రం హనుమాత్ వాహనంపై స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆర్చకులు వెంకటచార్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్చకులు శ్రీనివాసచార్యులు, కృష్ణమచార్యులు పాల్గొన్నారు.